నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

ఆదివారం 17 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 17, 2023

SANGAREDDY

పేజీలు : 8
PAGES




సంగారెడ్డి మండలం
కంది కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం వేస్తున్న హమాలీలు

## నత్తనడకన ధాన్యం కొనుగోళ్లు

- సంగారెడ్డి జిల్లాలో లక్ష్యం 2.93 లక్షల మెట్రిక్ టన్నులు
- ఇప్పటి వరకు సేకరించింది 1.68 లక్షల మెట్రిక్ టన్నులు
- రైతులకు ఇంకా పూర్తిగా అందని డబ్బులు
- యాసంగి సీజన్ ప్రారంభమైనా పూర్తికాని ధాన్యం సేకరణ

8




సిద్దిపేట అంబేద్కర్ సర్కిల్ వద్ద ర్యాలీలో పాల్గొన్న ఆటో కార్మికులు

# పోరుబాట

**ఆటో కార్మికులు పోరుబాట పట్టారు.** ఇప్పటికే పలు సంఘాలు వివిధ కార్యక్రమాలకు వేర్వేరుగా పిలుపునిచ్చాయి. కాంగ్రెస్ సర్కారు మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి మా పొట్ట కొట్టిందంటూ ఆటోకార్మికులు మండిపడ్డారు. ఉపాధి కోల్పోయిన తమ కుటుంబాలన్నీ రోడ్డున పడ్డాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంతోపాటు మెదక్ జిల్లా నర్సాపూర్, నిజాంపేట, రామాయంపేట డివిజన్, సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలలో ఆటో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. సిద్దిపేట ముస్తాబాద్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు వందలాదిగా ఆటోలతో కార్మికులు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం సిద్దిపేట మోడ్రన్ బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిద్దిపేట ఆటో క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు పాల సాయిరామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆటో కార్మికుల జీవితాల్లో చీకటి నింపిందన్నారు. సుమారు 50 లక్షల ఆటో కార్మికుల జీవితాలు రోడ్డు పాలయ్యాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

- సిద్దిపేట, డిసెంబర్ 16
(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

- రోడ్డెక్కిన ఆటో కార్మికులు
- సిద్దిపేట, మెదక్ జిల్లా నర్సాపూర్, నిజాంపేట, రామాయంపేట డివిజన్, సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలలో భారీ ర్యాలీ
- తమ పొట్టకొట్టొద్దంటూ ఆటోకార్మికుల నిరసన
- సిద్దిపేటలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించిన కార్మికులు

8

సిద్దిపేటలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న ఆటో కార్మికులు →





## వేరుశనగ సాగు..
# బహుబాగు

- ఆరుతడి పంటల్లో మేటి..
- నూనె గింజల పంటల్లోనూ ప్రత్యేక స్థానం
- 'వరి'కి ప్రత్యామ్నాయంగా రైతుల దృష్టి
- మేలైన విత్తనాలు ఎంచుకొని.. సస్యరక్షణ చర్యలు పాటిస్తే అధిక లాభాలు
- మార్కెట్‌లోనూ మంచి డిమాండ్

మధ్యపేజీల్లో..



హుస్నాబాద్ మండలంలోమహమ్మదాపూర్ శివారులో సాగవుతున్న వేరుశనగ పంట

# లక్ష్యం దిశగా..

## మెదక్ జిల్లాలో ముమ్మరంగా పంచాయతీ పన్నుల వసూళ్లు

- ప్రస్తుత ఆర్థిక సంవత్సరం టార్గెట్ రూ.11.01 కోట్లు
- ఇప్పటివరకు వసూలైంది రూ.7 కోట్ల 74 లక్షలు
- రూ.3.27 కోట్లు పెండింగ్
- జిల్లా వ్యాప్తంగా 70.29 శాతం నమోదు
- లక్ష్యాన్ని చేరుకునేందుకు అధికారుల ప్రత్యేక కార్యాచరణ
- ఊరూరా అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

మధ్యపేజీల్లో..



మెదక్‌లో ట్యాక్స్ వసూలు రసీదును అందజేస్తున్న పంచాయతీ అధికారి

**మెదక్ జిల్లాలో ఇంటి పన్నుల వసూళ్ల ప్రక్రియ** జోరుగా సాగుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.11.01కోట్లు లక్ష్యంకాగా, ఇప్పటివరకు రూ.7.74 కోట్లు వసూలయ్యాయి. వచ్చే ఏడాది మార్చి నెలాఖరు వరకు మిగతా రూ. 3.27 కోట్లు వసూలు చేసి వందశాతం పూర్తి చేసేందుకు అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. ఇందుకోసం పంచాయతీ సిబ్బందికి టార్గెట్ విధించి ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ దిశానిర్దేశం చేస్తున్నారు. ఊరూరా ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పిస్తుండడంతో ప్రజలు సైతం పన్నులు కట్టేందుకు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారు.

- మెదక్ (నమస్తే తెలంగాణ)
డిసెంబర్ 16

